



నరహరి బూట్లు తొ ఎక్కుని, డ్రాయింగు రూమ్‌లోకి వచ్చాడు.

అతనికోసం యెదురు చూస్తోన్న లావణ్య, లేచి నుంచుంది.

"ఇంత ఆలస్యమేవిటి డియర్?" గోముగా అంది, లావణ్య.

"బూట్లు వేసుకోవడం, ఆలస్యం యెలాగూ అవుతుంది కదా?" స జాయిషీ చెప్పాడు, నరహరి.

అందుకే, బూట్లు వేసుకునే అలవాటుకి స్వస్తి చెప్పమంటున్నాను. హాయిగా చెప్పులు వేసుకుంటే, యెంత సుళువుగా వుంటుందని?"

"సరేలే! మనం బైలుదేరుదామా" అన్నాడు, నరహరి.

"మీ ఆలస్యమే! అన్నట్టు, మనం వచ్చేసరికి లేటవుతుందేమో?"

"అయితేనేం? సరళ మేల్కొనే వుంటుందిలే."

"ఏమో! ఓమాట చెప్పేయకూడదూ?" అంది, లావణ్య.

నరహరి సరళని కేకవేశాడు.

సరళ లోపల్నించి వచ్చింది.

"ఏవండి?" అంది.

"మేం అలా సినిమాకి వెళ్తొస్తాం. ఇవ్వాళ ఒక్కరోజేగా లావణ్యకి తీరిక, యీవారంలో! మేం రావడం ఆలస్యమైనా, కాస్త మేల్కోని వుండు. మొద్దులా నిద్రపోకేం?" ఆజ్ఞాపించినట్టుగానే అన్నాడు నరహరి.

అలాగే అన్నట్టు, సరళ తలూపింది. ఆమె కళ్ళల్లో నీరు చిమ్మింది. తనఖర్మ గాకపోతే తాళికట్టిన భర్త, మరో స్త్రీ వెంటవుండి, భార్యకే అలా ఆజ్ఞాపిస్తూ వుంటే, అది యెంత దురదృష్టకరం! .. అనుకుంది.

లావణ్య విలాసంగా నవ్వింది.

ఆమె నవ్వులో అహం తొంగి చూస్తోంది.

నరహరి, లావణ్య చరచరా నడిచి వెళ్ళిపోయారు.

సరళ కళ్ళొత్తుకుంటూ, లోపలికి నిష్క్రమించింది. ఆమె గుండెల్లో అగ్నిపర్వతం బ్రద్దలయ్యింది. వంటగదిలో కూచుండిపోయింది, నిర్వికారంగా. ఏ స్త్రీ భరించనంత ఆవేదనని ఆమె మౌనంగా, కన్నీళ్ళుమింగుతూ భరిస్తోంది.

లావణ్య, స్కూలు మిస్ట్రెస్‌గా వుద్యోగం చేస్తోంది. చూడ్డానికి అందంగానే వుంటుంది.

నరహరితో లావణ్య పరిచయం, ఆర్నెళ్ళక్రితమే జరిగింది. అదీ ఓ పిక్నిక్కులో. అందమైన లావణ్యతో ఆరోజు పరిచయం కావడం, తన అదృష్టంగా భావించిన నరహరి, ఆమె నాకర్షించడానికి శతవిధాల ప్రయత్నించి విజయం సాధించాడు. వారి పరిచయం,. క్రమంగా ప్రేమగా పరిణతి జెందింది.

లావణ్య, నరహరి ప్రేమపిచ్చిని ఆసరా చేసుకొని అతని నీడలోనే తన జీవితాన్ని సాగించాలని నిర్ణయించుకుంది. ఆమెకు తెలుసు – నరహరి వివాహితుడని అయినా సరే, తనకి ఓ తోడు, నీడ కావాలనుకుంది. తన గత జీవితం తెలిసిన అవివాహిత యువకులెవ్వరూ, తనని వివాహం చేసుకుందుకు ముందుకు రావడంలేదు. అందుకే, తనప్రేమ వలలో చిక్కుకున్న నరహరిని వదులుకోదల్చ

లేదు. ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు గాబట్టి, జీవితం హాయిగా, ఓ సె యేరులా, ఓ ప్రేమగీతంలా సాగిపోతుం ని, ఆమె భావన.

*  *  *

ఓరోజు లావణ్య స్కూలుకి వెళ్ళిపోయాక, నరహరి న్యూ పేపరు చదువుకుంటూ కూచున్నాడు.

సరళ లోపల్నించి వ ). భర్తకి యెదురుగా కుర్చీలో కూచుంది. నరహరి భార్యని తన కెదురుగా చూడగానే యిబ్బంది ఫీలయ్యాడు.

"ఏమిటి సరళా?" న్యూ స్ పేపర్ని మడిచి ప్రక్కనే పెడుతూ అన్నా ు.

ఒక నిశ్చయంతో ఉ దిగాబట్టి, సరళ యేం భయపడలేదు.

"దాన్నెవతెనో తెచ్చి యింట్లో పెట్టారు. అడుగుతుంటే, యి గో వెళ్ళి పోతుందంటూ చెబుతూ వస్తున్నా రు. మీ సాన్నిహిత్యం ఎలా పెరుగుతు వస్తోందో గ్రహించలేనంతటి మూర్ఖురాల్ని కానండీ. మీకు సపర్యలు చెయ్యడమే గాకుండా, దానికి వండి పెట్టాల్సిన ఖర్మ నాక పట్టింది. ఇటువంటి రోజు వస్తుందని నెప్పుడూ వూహించలేదండీ: నాకు 'నా' అనే వాళ్ళెవరూ లేరనేసాకుని ఆధారం చేసుకుని, మరో స్త్రీతో మీరు విచ్చలవిడిగా తిరుగుతూ, నామీద అజమాయిషీ చెలా యిస్తుంటే సహించే సహనం, యిం నాలో క్షీణిస్తోందండీ! అగ్నిసాక్షిగా ెళ్ళాడిన నన్నుయిలా హింసిస్తూ వుంటే, నా 'వుసురు' వూరికనే పోదండీ. క, నేను సహించలేను కూడా..." ంటతడి పెట్టుకుంటూ అంది సరళ.

నరహరి మొహం పాలి యింది. సరళలో యిటువంటి మార్పు, యిట్లా చైతన్యం వస్తుందని అతడ వూహించలేదు. ఎందుకూ అం టే, ఆమె బొత్తిగా మెతక మనిషి. తనకి అ రాగా తన వాళ్ళంటూ ఎవ్వరూలేని వ్యక్తి. క ే, అతని వూహకి విరుద్ధంగా జరుగుత వుంటే, విస్తుపోయాడు. అసలు, యీభ వం, యీ చైతన్యం, ఆమెలో యెలా వుద ంచిందా, అన్న సంశయం వచ్చింది. ఎవరైనా ఆయెకు జ్ఞానోదయం చేస్తున్నా ? అన్న సందేహ ం కూడా కలిగిందతనికి.

"ఏమిటి సరళా నీపిచ్చి. నువ్వు అనవసరంగా కంగారుపడుతున్నావు గాని, నేను నీకు యేవిధంగానూ అన్యాయం చెయ్యనని యెప్పుడో చెప్పాను. ఆమెకి 'నా' అనే వాళ్ళెవరూ లేరు. అందుకే, ఆమెను ఆదుకున్నాను. అంతే. దీన్లో మరో విశేషం కూడా వుంది. తెలుసుకుంటే, నువ్వే ఆశ్చర్య పోతావు ..." అంటూ ఆమెకేసి చిరునవ్వుతో చూశాడు, నరహరి.

నరహరి, అందంగా వుంటాడు. అతను చిరునవ్వు నవ్వుతూ వుంటే, ఓ సినిమా యాక్టరులా అగుపిస్తాడు. అందుకే, సరళ మెత్తబడిపోయింది. ఆమెకి అదో బలహీనత!

"ఏమిటండీ ఆ విశేషం?" అం ఆసక్తిగా.

"మనకి వివాహమై ఆరేళ్ళు పూర్తయినా, సంతానయోగం లేదు పసిపిల్లలు తారాడని యిల్లు, యెంతబోసి వుంటుందో, నువ్వు అనుభూతిని పొందుతూ వున్నావు. ఈకారణం వల్లనే లావణ్య చేరదీశాను. ఆమెకి ఒక్క సంతానం కలిగి చాలు - ఆపాప నీదగ్గరే పెరుగుతుంది కద అప్పుడు మనింట్లో కొత్తకాంతుల వెల్లివిరుస్తాయి. ఏమంటావ్? నాప్లాన యెలావుంది?"

ఎదుటివాళ్ళని నమ్మించే మాట్లాడగలిగే శక్తి, నరహరికి వుంది.




సరళ భర్త మాటలు విన్నాక, కాస్త శాంతించింది. ఆమె హృదయానికి కొంత ఊరట కలిగింది. లావణ్యకయినా కడుపు పండితే, ఆపాప తన దగ్గరే పెరగాలి. ఆమె వుద్యోగం చేస్తోంది గాబట్టి ఆవిధంగా అయినా, తనకి పాపను పెంచే అవకాశం చిక్కుతుంది .... అన్న ఆనందం, ఆమెలో చోటుచేసుకొని ఓ విధమైన తృప్తి నిచ్చింది.

"ఏవిటలా ఆలోచనలో పడ్డావు సరళా?" అడిగాడు, నరహరి.

సరళ, భర్తకేసి సూటిగా చూసింది.

"మీరు చెప్పింది, నిజమేనా అని ?

"అక్షరాలా నిజం సరళా! నీమీద ఒట్టు .. అంతేకాదు. ఆమె సంపాదన కూడా మనదే! అది కూడా ఆలోచించాలి కదా ?"

"అది సరేనండీ! కాని, భార్యగా నా స్థానం" అనుమానాస్పదంగా ప్రశ్నించింది.

నరహరి, పొడిగా నవ్వేడు.

"అదెప్పుడూ సుస్థిరంగా వుంటుంది సరళా! నీవిచ్చిగాని, అగ్ని సాక్షిగా వివాహం చేసుకున్నాను నిన్ను. ఆ పవిత్ర స్థానం, మరొకరికి యెలాదక్కుతుంది చెప్పు! అటువంటి పిచ్చి పిచ్చి వుహల్ని పెంచుకోకు." అన్నాడు, ఆమెలో భయాందోళనలకు తావు లేకండా.

భర్త మాటల్ని నమ్మకుండా వుండలేక పోయింది సరళ.

"మరో విషయం. నన్ను ఓ వంట మనిషిగా గుర్తించవద్దని, లావణ్యతో చెప్పండి. నేనది సహించలేను. మీరూ యావిషయాన్ని గుర్తుంచుకోవాలి. నా వ్యక్తిత్వానికి యెటువంటి విఘాతమూ కలగనవ్వాళ్ళు. నేను సహిస్తాను. "నిష్కర్షగా చెప్పింది, సరళ.

నరహరి, మళ్ళీ ఆశ్చర్యపోయాడు. భార్య మొహంలోకి అదోలా చూశాడు.

"ఔను, యివన్నీ నీ మెదడులో పుట్టిన భావాలేనా? లేక ...యెవ్వరైనా .. " అర్థోక్తిలో ఆపేశాడు.

"అదేమిటండీ అలా అంటారు నేనేం దద్దమ్మనను కుంటున్నారా? నాకు యింకెవరయినా చెప్పాల్సిన అగత్యం యేముందండీ? స్వతహగా నాలోని భావాలే"

"వ్హూ ... నువ్వన్నట్టు, నీ వ్యక్తిత్వం యెప్పుడూ దెబ్బతినదు .. సరేనా ? "

"సరే " అంటూ అక్కడినుండి వెళ్ళిపోయింది, సరళ.

సరళ వెళ్ళిన వేపే క్షణం చూస్తూ వుండి పోయాడు, నరహరి, అతని మెదడులో యెన్నో ఆలోచనలు .. మళ్ళీ పేపరు తీసి, చదవడంలో నిమగ్నుడయ్యాడు.

ఓ చోట, భార్యని హత్యచేసిన భర్త, అన్న శీర్షిక క్రింద చిన్న న్యూస్ అయిటం యివ్వబడింది. దాన్నిచదివాక, నరహరి గుండెలు జోరుగా కొట్టుకున్నాయి. ఇంచుమించు తన లాంటి పరిస్థితుల్లోనే వున్న ఓ వ్యక్తి, ప్రియురాలి కోసం కట్టుకున్న భార్యనే హత్యచేసి, చట్టానికి పట్టుబడ్డాడు. యావజ్జీవ కారాగారాన్ని అనుభవిస్తున్నాడు

నరహరి మొహం, స్వేదంతో నిండింది. చేతిరుమాలుతో మొహం ఒత్తుకుని, పేపర్ని మడిచి ప్రక్కన పడేశాడు.

ఆ రోజు, మామూలుగా ఆఫీసుకి వెళ్ళాడేగాని, బుర్ర సరిగ్గా పనిచెయ్యడం లేదు, నరహరికి. ఆలోచించి, ఆలోచించి, ఓనిర్ణయానికొచ్చాడు. మెల్లగా లేచి, తన కొలీగ్ శేఖరం దగ్గరికి వెళ్లాడు..

'ఒరేయ్ శేఖరం, నాకో కొంప అద్దెకు కావాలి," అన్నాడు నీరసంగా ఆశ్చర్యంగా చూశాడు, శేఖరం.

'నీకు స్వంత యిల్లుందిగా : మళ్ళీ అద్దెకెందుకురా? "అన్నాడు, శేఖరం.

"వివరాలు తర్వాత చెబుతాగాని, ముందుకొంప చూడు.."

"అద్దెకొంప చూడ్డం యెంతసేపురా? మొదట, విషయం యేవిటో చెప్పు."

నరహరి, శేఖరం, చాలా సన్నిహిత స్నేహితులు. వారిద్దరి మధ్య రహస్యాలేమీ వుండవు. అందుకే, నరహరి, నిజాన్ని, దాచలేక పోయాడు. బరువుగా ఓ నిట్టూర్పు విడిచాడు

'లావణ్యతో నాకు పరిచయం యేర్పడిందని చెప్పాను కదర్రా."

"ఔను చెప్పావు.. అయితే?"

'ప్రస్తుతం, ఆమె మా యింట్లోనే వుంటోంది. కాని, మా ఆవిడ గొడవ పెడుతోందిప్పుడు. వీళ్ళిద్దరి మధ్య, సంఘర్షణ ప్రారంభమవ్వకముందే, ఆమెని మరోయింటికి మార్చేయాలనుకుంటున్నాను."

శేఖరం, ఆశ్చర్యంతో అదోలా చూశాడు, నరహరికేసి.

"అంటే, ఆమెని నీ వుంపుడుగత్తెగా వుంచుకుంటావా?" సూటిగ ప్రశ్నవేశాడు.

"అదేం కాదనుకో! ఆమెకి, మగదిక్కుగా వుంటున్నాను."

శేఖరం, సన్నగా నవ్వేడు.

"అవ్వపేరే ముసలమ్మ అన్నారట యెవరో! అదే అర్థం! నువ్వు అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్న నీఅర్ధాంగికి అన్యాయం చేస్తున్నావన్న విషయాన్ని గుర్తించుకున్నావా?"

నరహరి,కాస్తంత చకితుడయ్యాడు.

"ఇందులో అన్యాయం యేముందని? నా అర్ధాంగికి వుండే స్థానం, యెప్పుడూ వుంటుంది," అన్నాడు.

"ఇప్పుడు అలాగే అంటావు. కాని, లావణ్య ఆకర్షణలో పడి, నీ భార్యను నిరాదరణకి గురిచేస్తే ..?"

నరహరి మొహంలో, విసుగు ఛాయలు తారాడినవి.

"చాలించరా నీయక్షప్రశ్నలు అన్నాడు, విసుగ్గా.

"మరో విషయం మర్చిపోతున్నావురా, నరహరీ. నీయీనిర్వాకాన్ని, మీఆఫీస అధికారులకు తెలియ జేస్తే, యేమవుతుందో ఆలోచించావా?"

నరహరి, క్షణం పాటు విచలితుడయ్యాడు. అది నిజమేనని పించింది.

"సరళ, అలా చేయ్యదన్న నమ్మకం నాకుందిరా."

శేఖరం, పొడిగానవ్వేడు.

"అంటే, ఆమె మంచితనాన్ని, నువ్వు దుర్వినియోగం చేసుకుంటున్నావన్నమాట?" గుంభనంగా అన్నాడు.

నరహరి చప్పున సమాధానం చెప్పలేక పోయాడు. మౌనంగా మొహం దించుకున్నాడు. శేఖరం మళ్ళీ అందుకున్నాడు.

"సరేలేరా! నువ్వు చూడమన్నావు గాబట్టి, చూస్తాను. కాని, ఒక్క విషయం - సరళకి యేవిధమైన అన్యాయం జరిగినా, మనవాళ్ళందరూ మౌనంగా వుండరు." హెచ్చరించాడు, శేఖరం.

"అంత దూరం రానివ్వను లేరా..

"అయితే, సమస్యే వుండదు. ఇంటి సంగతి యెల్లుండిచెబుతాను.."

"ఓ.కే.." అక్కణ్ణించి తన సీట్లోకి వెళ్ళి పోయాడు, నరహరి శేఖరం. గట్టిగా ఓ నిశ్వాసంవదిలాడు.

*  *  *

నరహరి యిల్లు చేరుకునే సరికి, లావణ్య, రుద్రకాళి అవతారంలో డ్రాయింగు రూమ్‌లో కూచునుంది. ఆమెని చూసి, అదిరి పోయాడు.

నరహరి, రూమ్‌లో అడుగు పెట్టాడో లేదో, లావణ్య సర్రున లేచింది.

"వచ్చారా? ఇవ్వాళ యేదో తేలిపోవాలి. ఈయింట్లో నరళయినా వుండాలి... నేనైనా వుండాలి." కసురుగా, లావణ్య.

ఆమె నాసిక పుటలు కంపిస్తున్నాయి. మొహం జేవురించి వుంది నరహరి గుండెల్లో గుబులు రేగింది.

"ఏవయ్యింది లావణ్యా?" అన్నాడు.

"నేను 'టీ' చేసుకుని త్రాగాలట ... ఆమె చేసి యివ్వదట .." అంది కసురుగా.

నరహరికి, అర్థమయింది విషయమేమిటో! ఉదయం చెప్పిన దాన్ని, నరళ ఆచరణలో పెట్టినట్టు గ్రహించిన నరహరి, యేం చెబుతాడు?

అంతలో, నరళకూడా అక్కడికి వచ్చింది. ఆమె మొహం, అరుణ కాంతి పులుము కొని వుంది. ద్వారం దగ్గర నుంచుంది. భార్యను చూసి, గుటక మింగాడు, నరహరి.

"నేను, మీకు ముందే చెప్పానండీ. నన్నే వంట మనిషిగా గుర్తించొద్దని. ఎవరికేం కావాలంటే, వాళ్ళు చేసుకోవలసిందే." ధైర్యంగా చెప్పింది.

"అదికాదు నరళా .." సమాధాన పర్చాలని ప్రయత్నించాడు నరహరి. కాని, నరళ విన్పించుకునే స్థితిలో లేదు

"మరి, నాకేం చెప్పకండి. నేను మీకు అర్ధాంగిని గాని, దాసిని కాదు.." ఆవేశంగా అంది, నరళ.

లావణ్య మండిపడింది. చూశావా డియర్, అదీ యిదీ, అని యెంత మలకన చేసి మాట్లాడుతుందో ?" కోపంగా అంది, లావణ్య.

నరళకి, మంచి అదను దొరికింది. "వేవార్సు ముండవి. నీకు మర్యాద యివ్వాలేం? నీలాంటి వాళ్ళు వుండబట్టే కదే, యెన్నో చక్కని సంసారాలు విచ్చిన్న మౌతున్నాయి ?" వుద్రేకంగా అంది.

లావణ్యకి, వంతిపోయి నట్టయ్యింది. ఆమె మొహం, యెర్ర బారింది. కళ్ళు, నిప్పులు చెరుగుతున్నాయ్. నరళ, అంతగా తనని అవమానించిన పిదప ఒక్క క్షణంకూడా తానా యింట్లో వుండకూడదనుకుంది

"విన్నావా, విన్నావా నరహరీ, యెలా మీ ఆవిడ నన్ను అవమానిస్తోందో ? నేనేం గతిలేక వచ్చానా? నేనీ యింట్లో ఒక్క క్షణంవుండను. అంత చేతగాని వాడివి, నన్నెందుకు యిక్కడికి తీసుకొచ్చావు ? మన యిరువురి వివాహానికి, మీ ఆవిడ చేత అంగీకారపత్రంరాయించి తీసుకుంటానన్నావు ... ఆమె యెంతో మంచి దన్నావు ఇదేనా నువ్వు చేసిన నిర్వాకం ? ఎంత అవమానం ...?"

నరళకి, అసలు విషయం అర్థమయ్యింది ఇప్పుడు తెలిసింది, భర్త కపటనాటకం.

"ఇదటండీ సంగతి ? మీరిద్దరు కలిసి నాటక మాడుతున్నారా ? ఏవండీ, నాఅంగీకార పత్రాన్ని రాయించి తీసుకుంటారా ? చాలా బావుందండీ ప్లాను నాగొంతులో ప్రాణముండగా, అవని, చెయ్యనని మీకు తెలీదా! ఇంక వూరుకోకూడదు. మీయీ నాటకానికి, ముగింపు చూడాలి. ఇప్పుడే నలుగురి మధ్య పెడతాని విషయాన్ని." అంటూ బైటికి వెళ్ళి పోయింది, నరళ.

నరళ యెంత సాత్వికురాలో, వుద్రేకం వస్తే, అంతగా కఠినాత్మురాలు. ఈ నిజాన్ని, నరహరి వూహించ లేక పోయాడు. కంగారు పడ్డాడు. తాను వీధిన పడ్డం, అతనికి యిష్టంలేదు. శేఖరం హెచ్చరిక గుర్తువొచ్చింది.

"శాంతించు నరళా: ఆమె యిక్కణ్ణించి వెళ్ళి పోతుందిలే." అన్నాడు అడ్డంగా వచ్చి.

నరళ, తీక్షణంగా చూసింది.

"తక్షణం వెళ్ళనివ్వండి ..." అంటూ లావణ్య కేసి చూసింది. "వూ ..... వెళ్ళవే నంగనాచీ: ఉద్యోగం చేస్తున్నంత మాత్రాన, యింత విచ్చల విడిగా తిరగా లనుందేమిటే. ఉద్యోగం చేసినా, యింట్లో సంసారం చక్క బెట్టుకున్నా, స్త్రీకి, తన గౌరవం నిలబెట్టుకోవడం, అత్యంత ప్రధానమైందని తెలుసుకో: కొంపలు కూల్చడం కాదని తెలుసుకోవల్సింది. వూ ... కదులు .." రౌద్ర రూపం దాల్చింది, నరళ.

లావణ్యకి, మరింత అవమానకరంగా తోచింది, నరళ ప్రవర్తన. చరచరా లోపలికి వెళ్ళి, సూట్‌కేసు సర్దుకుని, దాంతో పాటు వచ్చింది.

నరహరికి, యేం చెయ్యాలో బోధపడక, అయోమయంగా చూస్తున్నాడు

లావణ్య నరహరి కేసి యెర్రగా చూసింది. "పిరికి వెధవ్వి ! నీకు ప్రేమ కలాపాలెందుకు చెప్పు ? నీ మూలంగా నా అహం దెబ్బతింది. నా వ్యక్తిత్వం మంటగల్సింది. ఛీ! ఛీ !! నువ్వు మనిషివికాదు. మళ్ళీ నీ మొహం చూడను నా దగ్గరికి రావడానికి ప్రయత్నించావో, వీధిన పెడతాను. అండర్‌స్టాండ్ ? బ్లడీ ఫూల్ . కవర్డ్ ..." అంటూ, చరచరా బైటికి నడిచింది.

"లావణ్యా. మాట ...లావణ్యా.." అంటూ ఆమె వెంట వెళ్ళ బోయాడు, నరహరి.

"ఆగండి. ఆ బజారు ముండని, వెళ్ళ నివ్వండి. వూ ... పదండి లోపలికి." అంది నరళ, భర్తకి అడ్డంగా వచ్చి. నరహరి, నిర్ఘాంత పోయాడు. నరళ అంతగా చైతన్య వంతురాలవుతుందని, ధైర్యంగా తననే యెదిరిన్నుందని, అతనెవ్వుడు వూహించలేదు. అందుకే, ఆశ్చర్యంతో భార్యకేసి చూస్తూ, మరేం అనలేక, లోపలికి నడిచాడు.

నరళ, దభాల్న తలుపు వేసి గడియ పెట్టింది. తనలోని చైతన్యానికి కారకురాలయిన యెదురింటి వెంకాయమ్మను మనసులోనే తల్చుకొని, అభినందించ కుండా, వుండలేక పోయింది. ఆమె చెప్పిన సలహాయే అదని, ఆమెకి తప్పించి, నరహరికి తెలీదుపాపం!